epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దిన పత్రిక



వైభవంగా
## ముక్కోటి ఏకాదశి
4

సంపుటి : 01 | సంచిక : 34 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 31 డిసెంబర్ 2025 | పేజీలు : 4





## కొత్త కొండలో అర్చక మండలి సమావేశం
3 లో

# మీ భవిష్యత్.. మీ చేతుల్లోనే..

- జాగ్రత్త గా డ్రైవింగ్ చేయాలి
- ప్రాణాలను కాపాడుకోవాలి
- ట్రాఫిక్ నిబంధన లను పాటించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రాణాలు అతి ముఖ్యమని, రోడ్ భద్రత నియమాలను పాటిస్తే.. ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎంఎన్ఆర్ గార్డెన్ లో మంగళవారం రోడ్ భద్రత, ప్రమాద నివారణలపైన ఆర్టీఏ మెంబెర్ అభి గౌడ్ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ.. భౌగోళికంగా జిల్లా లో నేషనల్ హై వే, ప్రధాన రహదారులు ఎక్కువ విస్తీర్ణం తో ఉన్నాయని..వాహనదారులు ట్రాఫిక్ నిబంధన లను తప్పకుండ పాటించాలన్నారు. కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, వివిధ కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చదువు, క్రీడలు రెండూ ముఖ్యమే..

జిల్లాలోని ధర్మకంచ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి పీఎంశ్రీ పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీలు మంగళ వారం ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై జ్యోతి ప్రజ్వలన, జాతీయ పత కావిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలకి ప్రభుత్వం అన్ని వసతులు కల్పస్తుందని.. వాటితో విద్యార్థులు లబ్ది పొందాలని, చదువుతో పాటు ఆటలు కూడా బాగా ఆడాలని, చదువు ఆటలు రెండు ముఖ్యమే అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ AD సత్తానారాయణ మూర్తి, CMO నాగరాజు, SGF సెక్రెటరీ గౌర్సింగ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అతి కొంతకాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

మన చౌరాస్తా

The Complete News way

# రైతాంగానికి యూరియాను అందుబాటులో ఉంచాలి

- సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శశిధర్



**కొమురవెల్లి, మన చౌరాస్తా:** రైతాంగానికి సరిపడా యూరియాను, నిరంతరాయంగా నాణ్యమైన త్రీఫేస్ కరెంటు అందించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం కొమరవెల్లి మండల కమిటీ సమావేశం ఉల్లంపల్లి సాయిలు అధ్యక్షతన మండల పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శశిధర్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై నాట్లు వేస్తున్న క్రమంలో రైతాంగానికి యూరియా దొరకక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత సీజన్ లోనే రైతులు యూరియా దొరకక పడరాని పాట్లు పడ్డారని అయినా రబీ సీజన్ లో యూరియాను అందుబాటులో ఉంచాలనే సోయి ప్రభుత్వానికి లేదన్నారు. యాప్ ల పేరుతో గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఫోన్ ఎలా వాడాలో తెలియని పరిస్థితులలో ఫోన్ ద్వారా యాప్ ల ద్వారా యూరియాను అందిస్తాం అనడం సరైనది కాదని అన్నారు. వేలిముద్రల పేరుతో సాంకేతిక కారణాలు చూపించి యూరియాను రైతాంగానికి అందకుండా చేస్తున్నారన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగాకి సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో నాట్లు వేస్తున్న ఈ సీజన్లో నాణ్యమైన త్రీఫేస్ కరెంటు అందించకపోవడం, వచ్చి పోయే కరెంటు వల్ల, నిరంతరాయంగా కరెంటు ఇవ్వకపోవడం మూలన సాగు విస్తీర్ణం తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతాంగం తీవ్రంగా నష్టపోతారని 24 గంటల కరెంటు నిరంతరాయంగా ఇస్తామని చెప్పి రైతాంగని మోసం చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం రైతాంగానికి సరిపడా యూరియాను, నిరంతరాయంగా 24 గంటలు కరెంటు అందించాలని డిమాండ్ చేశారు.లేని పక్షం లో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్థామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండల కమిటీ కార్యదర్శి తాడూరి రవీందర్,మండల కమిటి సభ్యులు అత్తిని శారద,తేలు ఇస్తారీ,తాడూరు మల్లేశం, నీల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రసులాబాద్ సర్పంచ్‌కు సన్మానం

కొమురవెల్లి, మన చౌరాస్తా : సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో మంగళవారం రోజు గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో 1 వార్డులో అంగన్వాడి బిల్డింగ్ దగ్గర బస్టాండ్ ఆవరణలో పోచమ్మ గుడి వద్ద శ్రమదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా డిపిఓ రవీందర్ రావు హాజరై వారు మాట్లాడుతూ రసులాబాద్ గ్రామంలో జిల్లా నుండి మొదటిగా శ్రమదానం చేస్తున్న సర్పంచ్ కి పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. గ్రామంలోని యువకులు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు . మీ గ్రామం ఆదర్శ గ్రామంగా కావడానికి మా వంతు సహకారం అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మప్ప, ఎంపీఓ శ్రీనివాస్ వర్మ, పంచాయతీ కార్యదర్శి బాల్ నరసయ్య, ఉపసర్పంచ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు రాధిక, మల్లేశం, బౌధూర్, మంజుల, లక్ష్మి, శ్రీకాంత్, పరశురాములు, ఆశ వర్కర్ సరూప, గ్రామ ప్రజలు, శ్రీనివాస్, ఐలేని, భాను, స్వామి, మహిపాల్, సంతోష్, అనిల్, నరేష్ , గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.





## పౌర హక్కులపై అవగాహన సదస్సు

**దూల్మిట్ట, మన చౌరాస్తా :** అంటరానితనాన్ని రూపుమాపాలని తహసిల్దార్ శ్యామ్ అన్నారు పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని (సివిల్ రైట్స్ డే) పురస్కరించుకొని ధూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి పౌరుడికి సమాజంలో స్వేచ్ఛగా మరియు సమానంగా జీవించే రాజ్యాంగ హక్కు ఉందని చట్టపరమైన హక్కుల గురించి మరింత అవగాహన పెంచుకోవాలని మరియు వారి హక్కులు ఉల్లంఘించబడితే చట్టబద్ధమైన మార్గాల ద్వారా న్యాయం పొందాలని పౌరులను ప్రోత్సహించారు. ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని అవమానించినట్లయితే చట్ట ప్రకారం శిక్ష అర్హులు అవుతారని పేర్కొన్నారు. గ్రామంలోని ఎస్సీ మరియు ఎస్టీ వారి పట్ల గుడులలో , విద్యలో, సమాజంలో ఎక్కడైనా వారి పట్ల అసమానతను లేదా అవమానించినటువంటి వారి గురించి మా దృష్టికి తీసుకురావాలని అట్టి వారిపై తగిన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని ప్రతి నెల చివరి రోజున మండలంలోని ఒక గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్ , గ్రామ పరిపాలన అధికారి వసంత మరియు ప్రజలు పాల్గొన్నారు.



## హెడ్ కానిస్టేబుల్ మృతి బాధాకరం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ నరేందర్ మరణించడంతో మంగళవారం రోజు చేర్యాల సర్కిల్ పోలీస్ స్టేషన్ లో అతని చిత్రపటానికి చేర్యాల సీఐ శ్రీను ఆధ్వర్యంలో చేర్యాల, కొముురవెల్లి, మద్దూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ నరేందర్ మరణించడం అత్యంత బాధాకరమని, సీనియర్ ఆఫీసర్ గా అనేక విషయాలలో అతని సూచనలు,సలహాలు ఉపయోగపడ్డాయని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై, కొమురవెల్లి ఎస్ఐ, మద్దూరు ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి ఆలయ హుండీ మంగళవారం లెక్కించారు. 49 రోజుల హుండీ లెక్కింపులో ఆదాయం నగదు రూ.1,15,42,056 నగదు, మిశ్రమ బంగారం 60 గ్రాములు, మిశ్రమ వెండి 5 కిలోల 500 గ్రాములు, విదేశీ కరెన్సీ 50 సమకూరాయి. హుండీ లెక్కింపు లో లలిత సేవ సమితి సేవ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి వెంకటేష్, పి విజయలక్ష్మి ఇన్స్పెక్టర్ దేవాదాయ శాఖ సిద్ది పేట డివిజన్, సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, చైర్మన్ గంగం నర్సింహరెడ్డి, సార్ల లింగం, చిగిరి కొమురయ్య, బొచ్చు ఎల్లయ్య, గొరిగే రవి, ఎన్ సత్యనారాయణ, వి వరలక్ష్మి, నాగరాజు, ఏ మల్లేశం, పి మహేష్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్వర్ణకారుడు నర్సింహచారి, ఎస్బిఐ బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన సర్పంచ్



**మద్దూరు మన చౌరాస్తా** : మద్దూరు తహసీల్దార్ అబ్దుల్ గాఫర్ రహీం ని నూతనంగా ఎన్నికైన మద్దూరు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ గ్రామ సమస్యల గురించి తెలియజేయడం జరిగింది. గ్రామ సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని కోరగా, సమస్యల పరిష్కారానికి మా నుండి ఎల్లవేళలా సహకారం అందిస్తామని తహశీల్దార్ రహీం తెలియజేశారు. ఈ కార్యక్రమములో RI అన్వర్,ఉప సర్పంచ్ శేఖిల్ అహమ్మద్, BRS పార్టీ సీనియర్ నాయకులు కె.మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు జిలానీ సిద్ధికి, ఫాయజ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# కొత్తకొండలో అర్చక ఉద్యోగుల సమావేశం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** ఈ రోజు కొత్త కొండ శ్రీ వీరభద్ర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో అర్చక ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు కంచనపల్లి రాజయ్య శర్మ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మెన్ గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ, దూప-దీప-నైవేద్య అర్చకుల కోసం చట్ట సవరణ చేసి వారిని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖకు రక్షణ కవచంగా మారిన 30/87, 2007 చట్టం మరియు 888 జీఓలను సవరించాలని కోరారు. 6A, 6B, 6C కేటగిరీ దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, నాలుగో తరగతి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మూడు కేటగిరీ దేవాలయాల్లో పనిచేస్తూ రెగ్యులర్ కాని అర్చక సిబ్బంది సుమారు 8 వేల మంది ఉన్నారని, వారి న్యాయ హక్కుల కోసం ఈ పోరాటం చేపడుతున్నామని తెలిపారు. 121 జీఓ రద్దు కారణంగా దేవాలయాల్లో ఐదేళ్ల సేవ పూర్తి చేసుకున్న తాత్కాలిక అర్చక ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్ట సవరణ కోసం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ చూపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కాలయాపన లేకుండా పదవి విరమణ పొందిన దేవాదాయ శాఖ ఉద్యోగులు, బహుముఖ ప్రజ్ఞాశాలులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 16 వేల దేవాలయాల్లో పని చేస్తున్న అర్చక ఉద్యోగులు, దూప-దీప-నైవేద్య అర్చకులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 2వ తేదీన మడికొండలో నిర్వహించనున్న వరంగల్ ఉమ్మడి జిల్లా అర్చక ఉద్యోగ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ మాట్లాడుతూ, తెలంగాణ దేవాదాయ శాఖలో అధికారులకు ఒక విధంగా, అర్చక ఉద్యోగులకు మరో విధంగా వేతన విధానాలు ఉన్నాయని, ఈ అసమానతలను తొలగించి ఒకే శాఖ-ఒకే వేతన విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, గుడ్ల శ్రీకాంత శర్మ, అర్చకులు తాటికొండ వినయ్ శర్మ, నందనం సందీప్ శర్మ, తాటికొండ రమేష్ శర్మ, జానకీపురం రవి శర్మ, శరత్ చంద్ర, శివకుమార్, శ్రావణ్ కుమార్, సిబ్బంది రవి, శ్రీధర్, బిక్షపతి, రాజేందర్ రాజు, కల్యాణి చాంద్, బీ. కవిత తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు అవగాహన

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** డ్రైవర్లు మీరు కూడా యూనిఫాం లేని పోలీసులే అని హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై స్థానిక ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులు, వ్యాన్లు, కార్లు, ఆటోలు నడిపే డ్రైవర్లతో పాటు ద్విచక్ర వాహణ దారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ని బందనలు ఉల్లంగించే వారు ఎంతటివారైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హుస్నాబాద్లో ఇక నుండి 24 గంటలు ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహించనున్నారని, డ్రైవర్లు సైతం 24గంటలు రోడ్లపైనే ఉంటారు కాబట్టి అనుమానస్పద స్థితిలో ఎవరు కనబడినా వారి వాహణాలలో ప్రయాణం చేసినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతే కాకుండా ప్రతీ డ్రైవర్ యూనిఫాం దరించాలని, రాంగ్ సైడ్ పార్కింగ్ చేయకూడదని, వాహణదారులు రాష్ డ్రైవింగ్ చేసినా, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఒక వేళ మైనర్లకు వాహణాలు ఇస్తే వాంచనీయ సంఘటన జరిగితే వాహణదారులతో పాటు వారి తల్లితండ్రులకు శిక్షపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది దూధ్యనాయక్, మొగిలినియక్, రాంప్రసాద్లో పాటు తదితరులు ఉన్నారు.





# పారదర్శకంగా యూరియా బుకింగ్ యాప్

**జనగామ, మన చౌరాస్తా :** యూరియా బుకింగ్ యాప్ రైతులకు సులభంగా, పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ చేయడంలో అత్యంత ఫలప్రదంగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. యాప్ ద్వారా జరుగుతున్న అమ్మకాలను కలెక్టర్ మంగళవారం స్టేషన్ ఘనపూర్ PACS ని సందర్శించి.. ఫర్టిలైజర్ బుక్కింగ్ యాప్ పని తీరును స్వయంగా పరిశీలించారు. యాప్ పైన రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. యాప్ వల్ల యూరియా కొనుగోలు సులభమయ్యిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



# వైభవంగా అరట్టు ఉత్సవం

**భీమదేవరపల్లి, మన చౌరస్తా :**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం రోజు అయ్యప్ప స్వామి అరట్టు ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల అనంతరం నిర్వహించే అరట్టు ఉత్సవం స్వామివారికి కంటి దోష నివారణ, శాంతి స్థాపన, లోక కల్యాణార్థం చేసే పవిత్ర ఆచారంగా భావించబడుతుంది.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి గ్రామ ప్రధాన వీధుల గుండా శోభాయాత్రగా ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప దీక్షాపరులు నల్ల వస్త్రధారణలో “స్వామియే శరణం అయ్యప్ప” నామస్మరణతో భక్తి పాటలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగులు పూసుకుని సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఉత్సవానికి మరింత శోభ చేకూర్చారు. అరట్టు ఉత్సవం ద్వారా స్వామివారి తపశక్తి సమతుల్యం అవుతుందని, గ్రామం నుంచి అపశకునాలు తొలగి సుఖశాంతులు నెలకొంటాయని భక్తుల విశ్వాసం. ఈ ఉత్సవం వ్రతధారుల దీక్ష పరిపూర్ణతకు సంకేతంగా భావించబడుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. అరట్టు ఉత్సవంతో భీమదేవరపల్లి గ్రామమంతా భక్తి వాతావరణంతో నిండిపోయింది.



# కోదండ రామాలయంలో పూజలు

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** యశ్వంతపూర్ గ్రామంలో నూతనంగా నిర్మితమైనటువంటి శ్రీ శ్రీ సీత,లక్ష్మణా మరియు భక్తా ఆంజనేయ సమేత శ్రీ కోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త శ్రీ ఠాగూర్ కాళీ మహేశ్వర సింగ్ ఆధ్వర్యంలో దేవాలయంలో స్వామివారికి అభిషేకములు,అలంకరణ,లక్ష తులసి పుష్పార్చనలు మరియు ఉత్తర ద్వారా దర్శనాలు అంగరంగ మహా వైభవముగా ఆలయ పూజారి ప్రవీణ్ ఆచార్య నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఠాగూర్ కాళీ మహేశ్వర సింగ్ మరియు కుటుబసభ్యులు, సందీప్ ఠాకూర్ , గ్రామ సర్పంచ్ బొల్లా సంపత్ యాదవ్ ,మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, నాగేందర్, సంపత్, బాల్నే నరేష్ గౌడ్,బన్నీ,దామెర రమేష్ మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది.








# వైభవంగా ముక్కోటి ఏకాదశి

ముక్కోటి ఏకాదశి సందర్భంగా బాణాపురంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. చెన్నకేశవాలయంలో ఉత్తర దార దర్శనం నిర్వహించారు.





Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**